ప్రతి అక్షరం ప్రజాహితం

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శుక్రవారం 26 -4-2024 సంపుటి :1 సంచిక :241 పేజీలు : 4 వెల : 5-00

## మరోమారు ప్రధానిగా మోడీ రావాలి




- తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే
- అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్
- రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

## అలా చేస్తే ఆయుధాలు వీడతాం




హమాస్ కీలక ప్రతిపాదన!



## వైసీపీని తొక్కేద్దాం.. కూటమిని తెచ్చేద్దాం

**ఏపీలో వైసీపీ పాలనలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగింది**

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

అన్నమయ్య జిల్లా,ఏప్రిల్25 ఆంధ్రప్రగతి
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. వైసీపీని పాతాళంలోకి తొక్కి.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఏపీలో వైసీపీ పాలనలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిపోయిందని జనసేనాని ఆరోపించారు. అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థి, మాజీ సీఎం నల్లా కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యం అవుతుందని.. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో 39 మంది చావుకు వైసీపీనే కారణం అని ఆరోపించారు.

- మిగతా 2లో పేజిలో

## పులివెందులలో జగన్ నామినేషన్



- జై జగన్ నినాదాలతో మార్మోగిన పులివెందుల
- పసుపుమూకలతో చేతులు కలిపిన చెల్లెమ్మలు
- కుట్రలు చేసిన వారితో చేతులు కలిపిన వారు వారసులా?
- అవినాశ్ రెడ్డి ఎలాంటి తప్పూ చేయలేదని వ్యాఖ్య
- చెల్లెళ్లపై ఘాటుగా విమర్శలు చేసిన సిఎం జగన్

కడప,ఏప్రిల్25 ఆంధ్రప్రగతి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం పులివెందులలోని మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీస్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. సీఎంతో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు ఆయన స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. చంద్రబాబు కుట్రలను ఎండగట్టిన జగన్.. పులివెందుల తన ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతలపై విమర్శలు

- మిగతా 2లో పేజిలో

## ఒకప్పుడు వైరి పక్షాలు ఇప్పుడేమో మిత్ర పక్షాలు

**– రాజంపేటలో అరుదైన ఘటన**

**–ఒకే వేదికపై బాబు, నల్లారి**



రాజంపేట,ఏప్రిల్25 ఆంధ్రప్రగతి
రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా సాధ్యమని గురువారం నాటి ఘటన రుజువు చేసింది. మాజీ సిఎంలు కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబుల కలయిక అపూర్వమని చెప్పుకోవాలి. ఒకాయన ఏకంగా 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా, 40 ఏళ్ల అపార అనుభవం ఉన్న రాజకీయ దురంధరుడు.. ఇంకోకాయన దాదాపు నాలుగేళ్లపాటు ఉమ్మడి ఆంధప్రదేశ్‌కు సీఎంగా, స్పీకర్‌గా విశేష సేవలు అందించిన రాజకీయ దిట్ట.. వేర్వేరు పార్టీలకు ప్రాతినిధ్యం వహించిన వీరిద్దరూ ఒకానొకప్పుడు 'నువ్వెంత అంటే నువ్వెంత' అనుకున్నారు. 'నువ్వా–నేనా' అంటూ సవాళ్లు విసురుకున్నారు. పరస్పరం ఎన్నో అవినీతి ఆరోపణలు గుప్పించుకున్నారు. కానీ కాలం గిర్రున తిరిగింది. 'రాజకీయాల్లో శాశ్వత శతృవులు–శాశ్వత మిత్రులు ఉండరు' అనే నానుడికి అతికినట్టు అనిపించేలా వారిద్దరూ ఇప్పుడు ఒకే వేదికపై కలిశారు. మమ్మల్ని గెలిపించండి అంటూ జంటగా కోరారు. వారే టీడీపీ అధినేత నారా చంద్రబాబు

- మిగతా 2లో పేజిలో

## రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

**గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి**

- అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు
- వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..
- బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
- జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
- బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్





హైదరాబాద్,ఏప్రిల్25 ఆంధ్రప్రగతి
రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం– వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400

మిగతా 2లో



## రాజధాని లేని రాష్ట్రం ఎపి మాత్రమే

- పదేళ్లుగా ఎలావుందో ఇప్పుడూ అంతే
- అమరావతిని భ్రమరావతి చేసిన జగన్, బాబు
- విజయవాడ ప్రచారంలో నిప్పులు చెరిగిన షర్మిల

విజయవాడ,ఏప్రిల్25 ఆంధ్రప్రగతి
గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపీలో రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ పాలనపై కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ సీఎం అయి ప్రజలను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ తరపున ఆమె విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి అవకాశమిస్తే అమెరికాలోని వాషింగ్టన్ డీసీని మించిన రాజధాని చేస్తానని జగన్ చెప్పారు.

- మిగతా 2లో పేజిలో

# పులివెందులలో నామినేషన్ వేసిన జగన్

(మొదటి పేజి (తరువాయి)

సంధించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్ పర్యటన సందర్భంగా పులివెందుల జై జగన్ నినాదాలతో మార్మోగిపోయింది. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ.. పులివెందుల నా ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు అండ్ కో కుట్రలను జగన్ ఎండగట్టారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన చిన్నాన్న వివేకాను చంపిన వాళ్ళెవరో ప్రజలకు తెలుసని, అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. దివంగత వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వారితో తన చెల్లెమ్మలు చేతులు కలపడం దుర్మార్గమని, ప్రజలు ఈ చెడిపోయిన రాజకీయాల్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ పులివెందుల తనకు అండగా నిలిచిందని, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కలను త్వరలోనే సాకారం చేస్తానని చెప్పారు. వైఎస్ వివేక హత్య కేసులో తనపై తన పార్టీ అభ్యర్థి అవినాష్‌పై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. ఈ కేసులో అవినాష్ ఎలాంటి తప్పు చేయలేదని నమ్మాను కాబట్టే ఆయనకు టికెట్ ఇచ్చానని



స్పష్టం చేశారు. ఈ కేసులో అవినాష్ ప్రమేయం ఉందన్న సునీత, షర్మిల కామెంట్స్‌కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. పసుపు మూకలతో చెల్లెమ్మలు చేతులు కలపారని ఆరోపించారు. తనను నేరుగా ఎదుర్కోలేక అంతా కలిసి ఒక్కసారి దాడి చేస్తున్నారని

అలాంటి పులివెందులలో వైఎస్, జగన్ ముద్రలేకుండా చేయాలని కొందరు కుట్ర పన్నారన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి యత్నిస్తున్నారని అన్నారు. వారి కుట్రలో భాగంగానే కొందురు వైఎస్ వారసులమని ముందుకొస్తున్నారని సునీత, షర్మిలను ఉద్దేశించి విమర్శించారు. అలాంటి వాళ్లకు బుద్ధి చెప్పాల్సింది, వైఎస్‌కు నిజమైన వారసులెవరో చెప్పాల్సింది ప్రజలే అన్నారు. అలాంటి ప్రజల్లో తనకు మంచి పేరు ఉందని దాన్ని తట్టుకోలేక తన ఇద్దరు చె÷-లలెళ్లతో కలిసి పచ్చ మూక కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబాన్ని టార్గెట్ చేసిందెవరో... ఆయనపై కేసులు పెట్టిందెవరో... విగ్రహాలు తొలగిస్తామన్నదెవరో ప్రజలకు బాగా తెలుసున్న జగన్... అలాంటి వారితో చేతులు కలిపిన వ్యక్తులు వైఎస్ వారసులు ఎలా అవుతారని అన్నారు. పసుపు చీరలు కట్టుకొని వైఎస్ఆర్ శత్రువులతో చేతులు కలిపిన వారు వారసులా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరు ఓటు వేస్తారని ప్రశ్నించారు. తమ ఓట్లు చీలిస్తే ఎవరికి ప్రయోజనమో గుర్తించాలని ప్రజలకు సూచించారకు. తన చిన్నాన్నను చెప్పింది ఎవరో దేవుడికి, జిల్లా ప్రజలకు బాగా తెలుసు అన్నారు జగన్. నిందితులకు ఎవరు మద్దతు ఇస్తున్నారని కూడా తెలుసు అన్నారు. వివేకాకు రెండో భార్య సంతానం ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ అక్కడకు వెళ్లారో... పదే పదే మీడియాలో ఆయన సంధిస్తున్న ప్రశ్నలు నిజం కాదా అని నిలదీశారు. అన్యాయంగా నాడు ఎన్నికల్లో ఓడించిన వాళ్లే ఇప్పుడు కుట్రలు చేస్తున్నారని... వారిచ్చిన స్క్రిప్టులనే వీళ్లు చదువుతున్నారని అన్నారు. అలాంటి వాళ్లు వైఎస్ వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు.

# వైసీపీని తొక్కేద్దాం.. కూటమిని తెచ్చేద్దాం

(మొదటి పేజి (తరువాయి)

అన్నమయ్య డ్యామ్ నుంచి ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా డ్యామ్ ప్రమాదంలో పడిందని.. దాని కారణంగా 39 మంది చనిపోయారని పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలను ఘోరంగా ఓడించాలని పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీని పాతళంలోకి తొక్కి.. కూటమిని గెలిపించాలని కోరారు. కూటమి అధికారంలోకి వస్తే రాజంపేట ప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే కూటమి ఏర్పడిందని మరోసారి పవన్ కళ్యాణ్ వెల్లిడంచారు. వైసీపీని చూసి ప్రజలు భయపడకుండా బయటకు వచ్చి ఓటు వేయాలని కోరారు. దీంతో వైసీపీ ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవాలని కోరారు.ఠ

# ఒకప్పుడు వైరి పక్షాలు

(మొదటి పేజి (తరువాయి)

నాయుడు- బీజేపీ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. రాజకీయాల్లో అప్పుడప్పుడూ అపూర్వ కలయికలు జరుగుతుంటాయి. అలాంటిదే గురువారం రాజంపేటలో జరిగింది. శతాబ్దాలపాటు వైరి పక్షాల్లో ఉండి పోరాడుకున్న నారా చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేటలో ఒకే రాజకీయ వేదికను పంచుకోవడం రాజకీయవర్గాలను ఆకర్షిం చింది. సుదీర్ఘకాలంపాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా రాజంపేట నియోజకవర్గం బరిలో నిలిచారు. కూటమి ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ రాజంపేటలో గురువారం ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభలో మాట్లాడారు.


ఈ సందర్భంగా ముగ్గురూ ఒకే వేదికగా పంచుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. ÷ఎదీర్ఘకాలంపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర విభజన అనంతరం చాలాకాలంపాటు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. అయితే తెలంగాణ ఎన్నికలు-2023 సమయంలో ఆయన బీజేపీలో చేరారు. కాగా బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమిలో టీడీపీ ఇటీవలే చేరిన విషయం తెలిసిందే. ఆ విధంగా అనూహ్య రీతిలో ఒకప్పుడు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న నాయకులు ఇప్పుడు ఒకే వేదికగా పంచుకోవాల్సి వచ్చింది. ఒకప్పుడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి చంద్రబాబును ఎదుర్కొన్న కిరణ్ కుమార్ రెడ్డి.. నేడు చంద్రబాబుతో కలిసి రాజశేఖర్ రెడ్డి కొడుకు జగన్మోహన్ రెడ్డి ఎదుర్కుంటుండడం ఆసక్తిదాయకమని రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.

# అలా చేస్తే ఆయుధాలు వీడతాం

ఇజ్రాయెల్- హమాస్ యుద్ధానికి దాదాపు ఏడు నెలలవుతోంది. ఇప్పటికీ అనేకమంది బందీలు ఉగ్ర చెరలోనే ఉన్నారు. మరోవైపు టెల్అవీవ్ భీకర దాడులు..గాజాను మరుభూమిగా మారుస్తున్నాయి. ఇప్పటికే 34 వేల మందికి పైగా మృతి చెందారు. ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ చర్చలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మారాయి. ఈ పరిణామాల నడుమ హమాస్ ఉన్నతస్థాయి రాజకీయ ప్రతినిధి ఖలీల్ అల్-హయ్యా కీలక ప్రతిపాదనలు చేశారు. 1967కు ముందునాటి సరిహద్దులతో కూడిన స్వతంత్ర పాలస్తీనా స్థాపనకు అంగీకరిస్తే.. ఇజ్రాయెల్‌తో ఐదేళ్లు, అంతకంటే ఎక్కువకాలం సంధికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా ఆయుధాలు వీడి.. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో ఏకీకృత ప్రభుత్వ ఏర్పాటుకు 'పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్'లో చేరాలనుకుంటున్నట్లు ఓ వార్తాసంస్థతో తెలిపారు

# మోదీజీ.. ఆ చప్పట్లకు మోసపోకండి

### ప్రధానికి ఖర్గే లేఖ



ఢిల్లీ: సంపద పునఃపంపిణీ, మంగళసూత్రం, వారసత్వ పన్ను.. తన ప్రసంగాల్లో ఈ పదాలను ఉపయోగించి ప్రధాని మోదీకాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.దీనిపై హస్తం పార్టీ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతోంది. ఈ సమయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే .. మోదీకి లేఖ రాశారు. చప్పట్లకు మోసపోకండంటూ సూచనలు చేశారు.'ఇటీవల సభల్లో మీ (మోదీ) భాష విని నేనేమీ ఆశ్చర్యపోలేదు. మీ ప్రసంగాలకు మీ సొంత వ్యక్తులు కొట్టే చప్పట్లు చూసి, మోసపోకండి. మీ మాటలతో నిరాశకు గురైన కోట్లాది మంది ప్రజల అభిప్రాయాలను మీ దరి చేరనివ్వడం లేదు. మా మేనిఫెస్టోలో చేర్చని అంశాల గురించి మీ సలహాదారులు మీకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. మా న్యాయపత్రాన్ని వివరించేందుకు మీతో వ్యక్తిగత భేటీ అయితే ఎంతో సంతోషిస్తాను. ఆ తర్వాత ఒక దేశ ప్రధానిగా మీరు అలాంటి తప్పుడు ప్రకటనలు చేయరు. మీ సూట్-బూట్ సర్కార్ కార్పొరేట్ రంగంలోని వ్యక్తుల కోసం పనిచేస్తోంది. వారి పన్నులు తగ్గించారు. వారు రీఫండ్స్ పొందుతున్నారు. మరోవైపు ఉద్యోగులు అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తున్నారు. ఆహారం, ఉప్పుపై కూడా పేదలు జీఎస్టీ చెల్లిస్తున్నారు.

# రాజధాని లేని రాష్ట్రం ఎపి మాత్రమే

(మొదటి పేజి (తరువాయి)

కానీ గెలిచాక ఏపీకి రాజధానే లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేదు. - రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదు...మన రాష్ట్రానికే ఈ దుస్థితి. మనకు చేతిలో చిప్ప తప్ప ఏమి లేదు' అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారు.జగన్, చంద్రబాబు, మోదీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపట్టారు. చంద్రబాబు సిరంగపూర్ అన్నారని..త్రీడీ గ్రాఫిక్స్ చూపించి 30 వేల ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. 2015 లో మోడీ వచ్చి భూమి పూజ చేసి.. యమునా నది నుంచి మట్టి తెచ్చి ఇచ్చారని.. ఇక మనకు చివరకు మిగిలింది మట్టే అంటూ కామెంట్స్ చేశారు. ఢిల్లీని తలదన్నే రాజధాని ఉండాలని మోడీ చెప్పారని.. బాబు సింగపూర్ లాంటి రాజధాని అన్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని అన్నారని.. అమరావతి కాస్తా చివరికి భ్రమరావతి చేశారంటూ మండిపడ్డారు. హైదరాబాద్ తానే కట్టానని చంద్రబాబు అన్నారని.. హైదరాబాద్ మించిన రాజధాని అని మళ్ళీ చెప్పారన్నారు. బాబు హయాంలో తాత్కాలిక భవనాలు తప్ప మిగిలింది ఏమి లేదన్నారు. దేశ విదేశాలు తిరిగారు తప్పా... పెట్టుబడులు రాలేదని అన్నారు. ఉద్యోగాలు లేవని.. పరిశ్రమలు లేవన్నారు. ఇక జగన్ మోహన్ రెడ్డి గెలిస్తే వాషింగ్టన్ డీసీ అన్నారని,... తర్వాత ఒక్కటి కాదు మూడు రాజధానులు అన్నారని ఎద్దేవా చేశారు. మూడు కాదు కదా ఒక్క రాజధానికి దిక్కులేదన్నారు. 10 ఏళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉందన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని విరుచుకుపడ్డారు. రాజధానికి సహాయం చేస్తామని బీజేపీ మోసం చేస్తే... మళ్ళీ వాళ్ల కొంగు పట్టుకొని తిరుగుతున్నారన్నారు. ఎందుకు నిధులు ఇవ్వలేదని అడిగిన వాళ్ళు లేరన్నారు. మోదీ కోసం చేస్తే నిలదీసే దమ్ము లేదని.. ఈ సారి బాబుకు ఓటు వేసినా, జగన్‌కు వేసినా డ్రైనేజీలో వేసినట్లే అని తెలిపారు. మనకు రాజధాని కావాలి అంటే... కాంగ్రెస్ రావాలి. పోలవరం కట్టాలి అంటే రాజధాని రావాలి. మనకు ఈ పొత్తులు, తొత్తులు వద్దు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి అని షర్మిల పేర్కొన్నారు.

# రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు.

# ఆరు బంతులకు ఆరూ సిక్సర్లే

### భాజపా అభ్యర్థి వ్యాఖ్యలపై అఖిలేశ్ రియాక్షన్



కన్నౌజ్: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ నుంచి నామినేషన్ వేశారు. రామ్‌గోపాల్ యాదవ్‌తో పాటు పలువురు పార్టీ ముఖ్యనేతలతో కలిసి వెళ్లి ఆయన రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నౌజ్ లోక్‌సభ సీటు నుంచి అఖిలేశ్ పోటీలో ఉండటంతో ఇక్కడ ఎన్నికలను భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్‌తో పోల్చుతూ భాజపా అభ్యర్థి సుబ్రత్ పాఠక్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దీటుగా కౌంటర్ ఇచ్చారు. 'వారు (భాజపా) బంతిని విసరలేరు.. బ్యాట్‌ను సైతం ఉపయోగించలేరు. మేం ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొడతాం' అన్నారు.

# మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

సిద్దిపేట,ఏప్రిల్25 లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు.

కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం,

శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించను న్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

# టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.

-మహిళలందరూ ఉద్యమస్ఫూర్తితో టీడీపీ కూటమి విజయానికి కృషిచేయాలి.

-టీడీపీ కూటమిని గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం.

-గోస్పాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో తెదెపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఏప్రిల్ 25:
తెలుగుదేశం పార్టీ మహాకూటమి అధికారంలోకి వస్తే మహిళలందరూ ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చని, తెలుగుదేశం పార్టీ మహాకూటమి సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని గోస్పాడు టిడిపి నాయకులు వీర సింహారెడ్డి , శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్ రెడ్డి, విశ్వనా థరెడ్డి. , సర్పంచ్ ప్రమీలమ్మ , మాజీ ఎంపిటిసి ఉసేని , ఫరూక్ హుస్సేనే , బాలన్న , ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహాకూటమిని గెలిపించాలన్నారు. ఈ శిల్పా కుటుంబ పాలనలో గోస్పాడు అభివృద్ధికి నోచుకోలేదని గోస్పాడు లో ఎక్కడ చూసినా సమస్యలు కొలువై ఉన్నాయన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గోస్పాడులో నీటి సమస్యను పరిష్కరిస్తామని అలాగే రోడ్లు , కాలువలు వేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామన్నారు . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని , ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని , రైతుకు ఏటా 20,000 ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాల గురించి



ప్రజలకు వివరించారు. తన గెలుపు కోసం, బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి అఖండ విజయం కోసం అందరూ స్వచ్ఛందంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.138 వా మే డే ను జయప్రదం చేయండి. ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25: ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో స్థానిక నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో గురువారం 138వ మే డే ను జయప్రదం చేయండి అనే కరపత్రాలు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది .ఈ కార్యక్రమం ప్రతాప్ అధ్యక్షతన జరగడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురామమూర్తి ,పి. సుంకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులపై అనుసరిస్తున్న 44 చట్టాలను నాలుగు



నల్ల చట్టాలుగా మార్చి కార్మికులను అణచివేయాలని చూడడం తగదన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి మోడీకి వత్తాసు పలకడం ఇది సరికాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్మికులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి 138వ మే డే ను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు .అలాగే వామపక్ష ఇండియా కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు .మతతత్వ పార్టీలను బెదరగొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి .శివ బాలకృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు కే. ప్రసాద్ ఎఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి. శ్రీనివాసులు, బి. శ్రీనివాసులు ఆటో యూనియన్ నాయకులు రమేష్, ఆనంద్, సుభాష్, మున్సిపల్ యూనియన్ నాయకులు రంజిత్, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ ,పబ్లిక్ టాయిలెట్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాల ముఠా లీడర్ ఎంపీ పోచా.. అని రైతులే అంటున్నారు..!

-రైతులే థ్నూ నీ బతుకుచెడా అంటున్నా ఛిగ్గులేదా పోచా.!

-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
నంద్యాల పార్లమెంట్ పరిధిలో మీ పోచా ఎలాంటోడు అని ఎవరైన అడిగితే థ్నూ నీ బతుకు చెడా అంటూ నాసిరకం విత్తనాల ముఠా లీడర్ అని రైతులే అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా". బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో గురువారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి బాధిత రైతుల సమక్షంలో విలేకరులతో బైరెడ్డి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో పోచా బ్రహ్మానందరెడ్డి నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టి తీవ్రంగా నష్టపుచ్చుతే భాదితులకు న్యాయం చేసేందుకు పంచాయతీ తానే చేసి పోచా తో రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చేసానన్నారు.
సొంత మండలం ఉయ్యాలవాడ, నీకు పరిశ్రమలు ఉన్న నంద్యాల మండలం చాబోలు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల తదితర గ్రామాల నీ భాధిత రైతులతో ఈ రోజు విలేకరుల సమావేశం పెట్టానని, కనీసం ఆ రైతుల గోడు వినయ్య పోచా అంటూ బైరెడ్డి బాధితులతో వారి ఆవేదనను వినిపించారు.ఇలాంటి ఎంపీ మాకు ఒద్దు పోచాకు ఓట్లు వేయవద్దని నీ భాధిత రైతులే తోటి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నా ఇంకా నీలో మార్పు లేదేమయ్య అన్నారు.నీకు వ్యసాయం శాస్త్రవేత్తగా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన, పాలకమండలి పదవి ఇచ్చి గౌరవం కల్పించిన నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానాన్ని సర్వనాశనం చేసేందుకు నీకు మనస్సు ఎలా వచ్చింది పోచా బ్రహ్మానందరెడ్డి అని బైరెడ్డి అన్నారు.110 ఏళ్ల సుధీర్ఘ కాలం నంద్యాలకే కాకుండా దేశ, విదేశాలలో నాణ్యమైన విత్తనాలు అందిస్తూ ఇటు రైతు లకు, అటు దేశానికే సేవ చేస్తున్న నంద్యాల ఆర్ ఏ ఆర్ ఎస్ ను కక్షగట్టి శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు రైతులకు దక్కకుండా చేసిన ఘనత ఎంపీ పోచా కే దక్కుతుందని బైరెడ్డి అన్నారు. ఎంపీ పదవి నీ సొంత ఆస్తులు పెంచుకునేందుకు ఉపయోగపడిందిగాని నంద్యాల పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి పాటు పడలేదని ఆరోపించారు. రైతులను మోసం చేసినోడు ఎప్పటికి బాగుపడలేదని, దేశానికి అన్నం పెట్టె రైతుకడుపు పొట్టవద్దని బైరెడ్డి హితవు పలికారు.రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జీవో 365 తెచ్చిన జగన్ ను ఎందుకు



నిలధీయలేదని, పార్లమెంట్లో నంద్యాల అభివృద్ధి కోసం ప్రశ్నించావా అని నిలదీశారు. నీ ఆసుపత్రి కి అడ్డు ఉన్నాయని బొగ్గులైన్ నిరుపేదల గుడిసెలు తీయించావ్, ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో నువ్వు మెడికల్ కళాశాల కొట్టేయాలని చూస్తే వైసీపీ రైతు లే ఆర్ ఏ ఆర్ ఎస్ భూములు కాపాడాలని హైకోర్టును ఆశ్రయిస్తే మీ అధికార బలంతో ఆర్ ఏ ఆర్ ఎస్ భూములు లాక్కున్నారు, అయితే హై కోర్టు కు రైతులు వెళ్లడంతో ప్రయివేట్ లేకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీ కేంద్రం మంజూరు చేసిందని బైరెడ్డి గుర్తు చేశారు.అధికార బలంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు గుణపాఠం చెబుతారని ఎంపీ పోచాను బైరెడ్డి హెచ్చరించారు.

# టిడిపికి భారీ షాక్ 13వ వార్డ్ నుండి 100 యువకులు వైసీపీలో చేరిక

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు టిడిపి కి చెందిన వందమంది యువకులు టైలర్ శివ, కాలువ నాగరాజు ఆధ్వర్యంలో మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వైసిపి చేరిన యువకులు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీలో పనిచేశామని ఎక్కడ కూడా గుర్తింపు లేకపోవడం అలాగే నంద్యాలకు ఒక్క మంచి పని కూడా చేయలేకపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాలలో సంక్షేమ అభివృద్ధిని చేసి చూపించారని అందువల్లే నేడు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామన్నారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత జగన్మోహన్ రెడ్డి వెంటే నడుస్తున్నారని ముఖ్యంగా ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని అదేవిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగలు కల్పించారని నంద్యాలలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చిన్న వయసులోనే ఎవరు చేయని అంత అభివృద్ధి నంద్యాలలో చేసి చూపించాడని మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి



నంద్యాలను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాడని తెలియజేశారు వచ్చేనెల మే 13 వ తారీఖున జరగబోయే ఎలక్షన్లలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి ఈ రెండు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు

# శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మార్చ్ 25:
నంద్యాల మండలంలోని కానాల గ్రామంలో వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముందుగా గ్రామ వైసిపి నాయకులు శిల్పారెడ్డికి స్వాగతం పలికారు. గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు సచివాలయాలు ఏర్పాటు చేసి తమ సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే ఎన్నికలలో కానాల గ్రామం నుండి భారీ మెజార్టీ అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా శిల్పారెడ్డి మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి ప్రతి గడపకు అందించారని అలాగే నంద్యాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా శిల్పా సేవ సమితి ద్వారా సేవా కార్యక్రమాలను అందిస్తున్నారని ప్రతి ఒక్కరు మంచి చేస్తున్న రవి అన్నకు మరో అవకాశం ఇచ్చి నంద్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. నంద్యాలలో తెలుగుదేశం నాయకులు ఎన్నో పదవులు అనుభవించి ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన లేకపోవడం అదేవిధంగా ఒక శాశ్వతమైన పని కూడా చేయలేదని అలాంటి వారికి ఓట్లు వేస్తే వృధా అయిపోతాయని వచ్చే ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని కోరారు.
విజయ శేఖర్ రెడ్డి ఎం. జగదీశ్వర్ రెడ్డి ఎం అనసూయమ్మ, ఎంపిటిసి జమురుద్దీన్, సిరిగిరి రంగారావు, సర్పంచ్ పిడి బావమ్మ, కానాల కాసిం, ఉదయ్ కుమార్ రెడ్డి ,పిడి ఉసేని, అబ్దుల్లాపురం ఫరుక్, మరియు గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి యూత్ జనరల్ సెక్రెటరీ టిడిపిలో చేరిక

-ఫరూక్ , బైరెడ్డి సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో నంద్యాలలో టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు రాయలసీమ రీజినల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ కాపు సేవా సమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి మరియు వైసీపీ నంద్యాల టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ , బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ వారితోపాటు 200 మంది వైసీపీని వీడి మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. దండే దస్తగిరి గారు దాదాపు 20 సంవత్సరాల నుంచి శిల్పా కుటుంబాన్నికి విధేయుడుగా ఉంటూ వారు చేసే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరిగిందని అలాగే వారి కుమారుడు దండే వెంకట నరేష్ గారు కూడా వైసిపి లో యూత్ జనరల్ సెక్రటరీగా చాలా క్రియాశీలకంగా పని చేయడం జరిగిందని అయినా కూడా శిల్పా కుటుంబం వారిని విస్మరించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అసహనానికి లోనైన వారు ఈరోజు వైసీపీని వీడి పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం అనేది చాలా శుభ పరిణామం అన్నారు. శిల్పా , శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను విస్మరించడమే వారు పనిగా పెట్టుకున్నారని వారికి గౌరవం ఇవ్వడం లేదన్నారు . అంతేకాకుండా వారి విధి విధానాలు నచ్చగా చాలామంది వైసిపి నాయకులు వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నారని, అలాగే జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని చంద్రబాబు నాయుడు ని సీఎం గా చేసుకోవాలని ప్రజల్ని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే 2024 మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.

# హిందీ టీచర్ సతీష్ కుమార్ ను ఉద్యోగం నుంచి తొలగించిన కర్నూలు విద్యాశాఖ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
గతంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ చేసిన పిర్యాదులలో పనిష్మెంట్లు పొందిన కొందరు టీచర్లు వారికి వత్తాసు పలికే మరి కొందరు కలిసి ఒక తప్పుడు అడ్రస్ లేని ఫిర్యాదు చేస్తే, దానిని ఆధారం చేసుకొని సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేస్తున్నానని సాకు చూపుతూ అక్రమంగా సస్పెండ్ చేసిన సంఘటన విదితమే. అంతే కాకుండా సుదూర ప్రాంతాల్లో అక్రమంగా పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చి వేధిస్తున్నారని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ 01.09.2022న పిర్యాదు చేయడం జరిగింది. జీ.ఓ.నం. 77, తేదీ: 30.10.2019 ప్రకారం గడివేముల మండలం, బిలకలగూడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో కానీ, జీ.ఓ.నం. 189, తేదీ: 20.04.1999 ప్రకారం సస్పెండ్ చేసిన కోవెలకుంట్ల మండలం, రేవనూరు ఉన్నత పాఠశాల లో కానీ, ఆంధ్రప్రదేశ్ ఎస్.సి కమీషన్ వారు మరియు ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవ రెడ్డి గారు సూచించిన నంద్యాల పరిసర ప్రాంతాలలో కానీ పోస్టింగ్ ఇవ్వాలని కోరినా పట్టించుకోకుండా కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సిబ్బంది కలిసి పెడచెవినబెట్టారని తెలిపారు.అంతేకాకుండా సతీష్ కుమార్ 01.09.2022న చేసిన ఫిర్యాదుపై 19 నెలల తర్వాత విచారణ చేసిన రాష్ట్ర అధికారులు రిపోర్టు ఇవ్వకముందే, ఒక పథకం ప్రకారం తయారు చేసిన నంద్యాల ఉపవిద్యాశాఖాధికారీ మహమ్మద్ బేగ్ మరియు 10 మంది టీచర్లు కలిసి తయారు చేసుకొని ఇచ్చిన ఒక తప్పుడు మోసపూరిత నివేదిక ఆధారంగా సతీష్ కుమార్ ఉద్యోగం తొలగించారని తెలిపారు.సమస్య రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పరిధిలో ఉండగా, కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ అత్యుత్సాహం కనబరుస్తూ, మహమ్మద్ బెగ్ ఇచ్చిన తప్పుడు విచారణ నివేదిక చెల్లదని, ఆ నివేదిక ఆధారంగా ఇచ్చిన షోకాజ్ నోటీసు కూడా చెల్లదని, తనపై తయారుచేసిన తప్పుడు ఫైలు ఆధారంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి పలుమార్లు విజ్ఞాపన చేసుకున్నా కూడా వాటిని పెడచెవిన పెడుతూ ఏకపక్షంగా ఉద్యోగం నుండి తొలగించడం పై సతీష్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంలో చట్ట, న్యాయ పరిధిలో ఫిర్యాదు చేస్తానని ఇందులో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా భాగస్వాములైన అందరిపై కూడా పిర్యాదు చేస్తానని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బిటీఎఫ్ నాయకులు జయపాల్, జగదీష్, సంజీవ్, మౌలిబాష, సుబ్బారావు, శేఖర్ విజయారాణి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో పూర్తిగా ఖాళీ అవుతున్న వైసిపి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:నంద్యాల పట్టణంలోని ఐదో వార్డు నందు వైసీపీ నుంచి టిడిపిలోకిచేరిన దాదాపు 100 కుటుంబాలు
మనియార్ ఖలీల్ %ు% అజీమ్ గారి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలోకి చేరిన ఫరూక్ అన్సార్ రఫీ షబ్బీర్ రసూల్ అక్రమ్ మహాభాష జైలన్ ఖలీల్ బాబా ఫక్రుద్దీన్ మరియు తదితరులు వైసిపి వీడి టిడిపి లో చేరడం జరిగింది వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా
వైసీపీ చేస్తున్న అన్యాయాలు ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా పేదలకు మైనారిటీలకు ఇచ్చిన హామీలను సైతం మాట తప్పి
దుల్హన్ పథకాన్ని మర్చిపోయి రంజాన్ తోఫా సంక్రాంతి తోఫా
పేదల నోటి దగ్గర నుంచి లాగేసిన అన్నా క్యాంటీన్లు ఎన్నో ఎన్నెన్నో వారు చేస్తున్న అన్యాయాలను సహించలేక అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని మేము అందరం భావించి తెలుగుదేశం పార్టీ లో దాదాపుగా 100 కుటుంబాలు చేరడం జరిగింది.

## జగనన్న ను గెలిపించుకుంటేనే

# రాష్ట్ర భవిష్యత్.

-వైసీపీ అభ్యర్థి శిల్పా రవి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
వైఎస్ఆర్ సిపితోనే పేదల జీవితాలలో వెలుగులు నిండుతాయని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుండి 29వ వార్డు షాదిక్ నగర్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వార్డు ఇంచార్జ్ జలీల్ భాషా ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.భారీ జన సందోహం మధ్య..పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల ఆత్మీయ, ఆదరాభిమానాల మధ్య ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.జగన్ పాలనలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ, ప్రజారంజక పాలన కోసం మరలా వైఎస్ఆర్ సిపి ని ఆదరించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూజగన్ తోనే సంక్షేమ రాజ్యం సాధ్యమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేర్చారన్నారు.జగనన్న ను గెలిపించుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు .ధర్మయుద్ధం చేస్తున్న సీఎం జగన్ కు అండగా నిలవాలని, అధర్మ కూటమికి బుద్ధి చెప్పాలన్నారు.వైఎస్ఆర్ సిపి పాలనకు, గత టి డి పి పాలనకు ప్రజలు భేదం తెలుసుకోవాలన్నారు.
కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థి ఎన్నడు కూడా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను కానీ కష్టాలను కానీ తెలుసుకోలేకపోయారని ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు రావడం ఎలక్షన్లో అయిపోయిన వెంటనే మర్చిపోవడం జరుగుతుందన్నారు ఇలాంటి వారికి మే 13 వ తారీకు జరగబోవు ఎన్నికలలో పోటీ చేయుచున్న వైసీపీ అభ్యర్థులుగా మీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయ్యాలని అభ్యర్థించారు.

# నంద్యాల ఎంపీ గా ఏమి అభివృద్ధి చేశావ్ పోచన్న..?

-బైరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత ఎంపీ పోచాకు లేదు.

-నవరత్నాలపేరుతో రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీసిన జగన్

-నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా". బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
నంద్యాల పార్లమెంట్ సభ్యులుగా గత ఇదేళ్ళు ఏమి అభివృద్ధి చేసావని మళ్ళీ నిన్ను గెలిపించాలని పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డిని టీడీపీ ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి నిలదీసారు.గురువారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. రాయలసీమ అభ్యున్నతికి తన తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాజీలేని పోరాటం చేస్తున్నారని, రైతులను మోసం చేసి అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్న మీరు కూడా బైరెడ్డి కుటుంబాన్ని విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బైరెడ్డి శబరి అన్నారు.అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రానికి రెండు కళ్లలాంటివని, వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి నవ మోసాలు చేశారని విమర్శించారు.మళ్ళీ జగన్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాభివృద్ధి మరో 30 ఏళ్ళు వెనక్కు వెళ్లడమేనన్నారు. పాలనలో అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతుందని బైరెడ్డి శబరి అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ పెరిగిపోతోందని, జగన్ పై ఎన్నో ఆశలుపెట్టుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి లేక చెడు అలవాట్లకు బానిసై కుటుంబాలకు మానసిక వేదన కలిగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పబోతున్నారని ఆమె అన్నారు.
నంద్యాల ఎంపీ తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు టీడీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్ సీపీ తోనే పేదల జీవితాలలో వెలుగులు. -శిల్పారెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డులో వార్డు కౌన్సిలర్ శిరీష వార్డు ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాలను తక్కువ సమయంలోనే రవి అన్న అభివృద్ధి చేసి చూపించాడని తెలుగుదేశం నాయకులు 21 సంవత్సరాలు అధికారం అనుభవించి నంద్యాలకు ఏమి చేయలేకపోయారని ఇప్పుడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేయడానికి మరోసారి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఎంతోమంది పేదవారికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే పంపించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని నంద్యాలలో శిల్పా రవి అన్న మ సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా కష్టాలలో ఉన్న పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తూ నంద్యాలను అభివృద్ధి చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారని ఎప్పుడు కూడా ప్రజల బాగోగులు గురించి ఆలోచించేవాడని ప్రజలకు మంచి చేయాలన్నదే రవన్న ఉద్దేశం అన్నారు. అందువల్లే వచ్చేనెల మే 13న జరగబోవు ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పండి.

-మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు ఫరూక్ నగర్ టిడిపి నుండి దాదాపు 150 కుటుంబాలు మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమెన్, కౌన్సిలర్ కలాం భాష ,మస్తాన్ బాబా, వైసిపి నాయకులు, మహబూబ్ బాషా, సోహెల్ రానా, ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. నంద్యాలలో ఎప్పుడు జరుగునంత అభివృద్ధి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత గుర్తింపు అభివృద్ధి పనులను చేశారని అందువల్లే నేడు వైసీపీలో చేరిన జరిగిందన్నారు. అదేవిధంగా వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గెలుపుకు మా వంతు కృషి చేసి నంద్యాలలో వైసీపీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధికి యువకులు ఆకర్షితులై టిడిపి జనసేన నుండి పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరుతున్నారని యువత భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి రావాలని అదేవిధంగా నంద్యాలలో యువకుడు ఉత్సాహవంతుడు వైసిపి అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలోనే ఎన్నడు జరగనంత అభివృద్ధిని ప్రజలు అందించాడని మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాడని తెలియజేశారు.
వచ్చేనెల మే 13 వ తారీకు జరగబోవు ఎలక్షన్లలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

## ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు ఎన్ ఎమ్ డి ఫాజిల్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:
ఎన్ఎండి ఫాజిల్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇంకెన్నాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లి బతుకుతాం, మన రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి మనబిడ్డలకు స్థానికంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో మెరుగైన పాలసీ తీసుకువస్తాం. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు . దీంతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు . అందుకు అనుగుణంగా పనిచేస్తాం. ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. నంద్యాల రూపురేఖలు మార్చడానికే ఎన్ ఎం డి ఫరూక్ వచ్చారు. ఆనాడు హైదరాబాద్ లో చంద్రబాబునాయుడు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని హేళన చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే అమరావతిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా వార్డుల్లో సమస్యలను కూడా పరిష్కరించాలి.మన వార్డు నందు రోడ్లు, డ్రైయిన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు రాబోయే ప్రజాప్రభుత్వంలో తాము అందిస్తామని ఫాజిల్ చెప్పారు. అలాగే అందరూ నంద్యాల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY VARADALA MAHESH PRINTED AT DHARSHINI PRINTERS Door NO 17-2-1/1, D.M. PALLI,WARD 32 VILLAGE, BAPATLA WEST U VILLAGE, BAPATLA MANDAL BAPATLA 522101 GUNTUR DISTRICT ANDHRA PRADESH PUBLISHED AT Door NO 17-2-1/1, DAGGUMALLI VARI PALEM, BAPATLA POST and MANDAL, GUNTUR DISTRICT 522101. ANDHRA PRADESH EDITOR VARADALA MAHESH RNI Reg No APTEL/2022/85794 CELL 9966829276 Mail ID vignanavilekari@gmail.com